

మన భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

సోమవారం 19 అక్టోబర్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 3



ఘనంగా సూర్యాపేటలో సద్దుల బతుకమ్మ సందడి













-పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు

-మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్యాది, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ల సందడి

భానుపురి/సూర్యాపేట

ఒక్కొక్క పువ్వేసి చందమామ రెండు జాములయ్య చందమామ అంటూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో 9వ రోజు సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా వాడవాడల పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మలను తీర్చుకొని ఆడి పాడి సందడి చేశారు. సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పలు చౌరస్తాలో పెద్ద ఎత్తున ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేశారు. సూర్యాపేటలోని మినీ ట్యాంక్ బండ్ సద్దుల చెరువు వద్ద పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్యాది, మాజీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మునిసిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా తో పాటు వివిధ పార్టీల కౌన్సిలర్లు పాల్గొని ఏర్పాట్లను పరిశీలించారు. ఎనిమిది రోజులుగా జరిగిన ఈ బతుకమ్మ వేడుకలు చివరి రోజు స్ బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

-తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేక బతుకమ్మ

సాంస్కృతి సాంప్రదాయాలకు తెలంగాణ పెట్టింది పేరు అని వాటిని ప్రతిబింబ చేసేది మన పండుగ బతుకమ్మ అని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి తెలిపారు. ఆయన సతీమణి తో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. బతుకమ్మను మహిళలంతా కలిసి నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. పూలను పూజించే పండుగ బతుకమ్మ పండుగ అని, ప్రపంచవ్యాప్తంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహి స్తున్నారని తెలిపారు. గత లో పది సంవత్సరాలుగా బతుకమ్మ పండుగను అధికారికంగా జరుపుకొని, ఆడపడుచులకు ఉచితంగా బతుకమ్మ చీరలు పంపిణీ చేశామని తెలిపారు.

-ఆనందోత్సవాలతో బతుకమ్మ పండుగ

బతుకమ్మ పండుగను గత 8 రోజులుగా ఆనందోత్సవాలతో మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకలు నిర్వహించుకున్నారని, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలు పెద్ద ఎత్తున జరుపుకునే పండుగలు బతుకమ్మ పండుగ అని కొనియాడారు.

విజయ దశమి వేడుకలకు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కి ఆహ్వానం



భానుపురి /సూర్యాపేట టౌన్

ఈనెల 20 న విజయదశమి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ లో గల జిల్లా పరిషత్ కార్యాలయంలో సాయంత్రం 5 గంటలకు సూర్యాపేట మున్సిపాలిటీ సహకారంతో శ్రీ సంతోషి మాత దేవాలయం ఆధ్వర్యంలో జరుగు శమీ పూజ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుతూ ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి,సునీత దంపతులకు శ్రీ సంతోషిమాత దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో శ్రీ సంతోషి మాత దేవాలయం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాష్ రావు , ఉత్సవ కన్వీనర్ గోపారపు రాజు ఉపాధ్యక్షులు బెలిదే అశోక్ ,గుండా వెంకన్న తదితరులు ఉన్నారు.

శ్రీ దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ సంతోషిమాత







భానుపురి /సూర్యాపేట కల్చరల్

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రీ సంతోషి మాత అమ్మవారు ఎనిమిదవ రోజు ఆదివారం దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీ కృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. భవాని దీక్ష మాతలకు దీక్షా పూజలతో పాటు చండీ హోమం రుద్ర హోమం నిర్వహించారు. శ్రీ దుర్గాదేవి అలంకార చేయించినభక్తులకు సామూహి కంగా కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుజామున అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్ర యంత్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రుల భాగంగా బ్రాహ్మణ ముత్తైదువకు సుహా సిని పూజ నిర్వహించారు. మంగళ నిరాజనం మంత్రపుష్పాలతో అమ్మవారిని కీర్తి పాటలు పాడారు. మహిళలు సామూహికంగా సౌందర్యలహరి శివానం దలహరి లలితా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ ప్రధాన కార్య దర్శి పబ్బ ప్రకాశ రావు కోశాధికారి కొత్త మల్లికార్జున్ ఉత్సవ కన్వీనర్ గోపారపు రాజు ఉపాధ్యక్షులు సోమా శ్రీశైలం సహాయ కార్యదర్శి యమా వెంకటే శ్వర్లు, ఉత్సవ నిర్వాహ సభ్యులు గోపారపు రాజు, శ్రీ మహాలక్ష్మి అలంకరణ చేయించిన భక్తులు యానాల వెంకటరెడ్డి , గుండా కృష్ణ, గజ్జి నాగేందర్ , కొల్లూరు మాల్యాద్రి ,భక్తులు కంచర్ల లీల,అర్చకులు అశోక్ మిశ్రా, రాఘువా చార్యులు, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

శమీ పూజకు మాజి శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావుకు ఆహ్వానం



భానుపురి /సూర్యాపేట

ఈనెల 20 మంగళవారం రోజున విజయదశమి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల జిల్లా పరిషత్ కార్యాలయంలో సాయం త్రం ఐదు గంటలకు సూర్యాపేట మున్సిపాలిటీ సహకారంతో శ్రీ సంతోష మాత దేవాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన షమీ పూజ కార్యక్రమానికి పాల్గొనవలసిందిగా కోరుతూ మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటే శ్వరరావు కు శ్రీ సంతోషి మాత దేవాలయ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ ఉత్సవ నిర్వహకులు గోపారపు రాజు లు ఆదివారం ఆయన నివాసంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సద్దల చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్యాది

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ



భానుపురి/సూర్యాపేట

తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుందని సూర్యాపేట పట్టణ పెరిక సంఘం అధ్యక్షులు పత్తిపాక వేణుధర్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి వెంట ఉన్న సూర్యాపేట పెరిక భవన్లో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించి మాట్లాడారు. బతుకమ్మ గొప్పతనాన్ని భావి తరాలకు తెలియజేయాల్సిన అవసరముందన్నారు. పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని అలాంటి బతుకమ్మ వేడుకలను పెరిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి యేటా ఇదే మాదిరిగా బతుకమ్మ వేడుకలను నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం మహిళా మణులు రంగు రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక చోట చేర్చి గౌరమ్మను పూజిస్తూ ఆడుతూ పాడుతూ సందడి చేశారు. అనంతరం సమీప చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసి వాయనాలు ఇచ్చి పుచ్చుకున్నారు. గౌరమ్మ అందరిని చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం మహిళలు పత్తిపాక వీరమ్మ, పోతురాజు సుజాత, పిన్నేని అనిత, పత్తిపాక ప్రమీల, జూకూరి గీత, ధన్యాకుల సరిత, పిన్నని అనిత, అంకతి ఉపేంద్ర, జుట్టుకొండ నాగలక్ష్మి, బందు మమత, దన్యాకుల రజిత, పిన్నని వసంత లక్ష్మిలు పాల్గొన్నారు.



పోలీసు ఉత్తమ సేవా పతకం అందుకున్న సూర్యాపేట జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి

భానుపురి/హైదరాబాద్

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు--2026 సంద ర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతి భా పురస్కారాల్లో సూర్యాపేట జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డికి పోలీసు ఉత్తమ సేవా పతకం లభిం చింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ డీజీపీ కార్యాలయంలో రవీందర్ రెడ్డికి పత కాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సంద ర్భంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ అదన పు ఎస్పీ రవీందర్ రెడ్డిని అభినందించారు. పోలీసు శాఖలో సుదీర్ఘకాలంగా వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు విలువైన సేవలు అందించారని, విధి నిర్వహణలో చూపిన అంకితభావం, కృషి అభినందనీయమని కొనియాడారు.



-సుదీర్ఘ పోలీసు సేవలకు గుర్తింపు..

అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి 1992 సంవత్సరంలో సబ్ ఇన్స్పెక్టర్గా పోలీసు శాఖలో నియామకమై, పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్లో తొలి పోస్టింగ్లో విధులు నిర్వహించారు. అనంతరం 2007లో సర్కిల్ ఇన్స్పెక్టర్గా పదోన్నతి పొందారు. ఎస్ఐ, సీఐ హోదా ల్లోఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని వివిధ ప్రాంతా ల్లో సేవలందించారు. 2017లో డీఎస్పీగా పదోన్నతి పొందిన అనంతరం సీఐడీ విభాగంలో విధులు నిర్వహించారు. 2021లో అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది వికారాబాద్ జిల్లాలో అదనపు ఎస్పీగా బాధ్య తలు నిర్వహించారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ డీసీపీగా, నిజామాబాద్లో, సికింద్రాబాద్ రైల్వే విభా గంలోనూ వివిధ హోదాల్లో సేవలందించారు. పోలీసు శాఖలో మూడు దశాబ్దాలకు పైగా వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు అందించిన సేవలకు గుర్తింపుగా ఆయ నకు పోలీసు ఉత్తమ సేవా పతకం లభించడం వల్ల సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ హర్షం వ్యక్తం చేసింది. పోలీసు శాఖకు గౌరవం తీసుకొచ్చిన అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డికి జిల్లా ఎస్పీ కె. నరసింహ మరోసారి అభినం దనలు తెలిపారు.



అతి పెద్ద బతుకమ్మతో మహిళల సందడి

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేక బతుకమ్మ



తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశేట్టి నివేదిత లక్ష్యాది తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మను పేర్చి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పువ్వులనే పూజించే అతిపెద్ద పండుగ బతుకమ్మ అని తెలిపారు. దసరా పండుగను ఆనందోత్సవాలతో నిర్వహించుకోవాలని తెలిపారు.



బతుకమ్మ తో సందడి చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు
రాచకొండ శ్రీనివాస్ సతీమణి జ్యోతి



చిన్నారుల బతుకమ్మ సందడి

బుల్లెట్ ట్రైన్ సాధన రిలే నిరాహారదీక్షలకు విరామం

భానుపురి /సూర్యాపేట

బుల్లెట్ ట్రైన్ రైల్వే కారిడార్ సాధన లక్ష్యంగా గత 90 రోజులుగా కొనసాగుతున్న పలు ఉద్యమ రూపా లలో, ఉద్యమం లో భాగంగా 65 రోజులుగా రిలే నిరాహార దీక్షలకు కొద్ది రోజులు విరామం ప్రకట స్తున్నట్లు బుల్లెట్ ట్రైన్ సాధన కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకి రెడ్డి తెలిపారు.ఆదివారం పెద్దిరెడ్డి రాజా నివాసం లో జరిగిన ఉద్యమ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణా ఆడబి డ్డలకు ప్రియమైన బత ుకమ్మ, తెలంగాణా ప్రజలకు పెద్ద పండుగ దసరా, దీపావళి పండుగల సందర్భం మరియు రాష్ట్ర ముఖ్య మంత్రి, కేంద్ర రైల్వే మంత్రి ని ఢిల్లీ లో కలిసి బుల్లెట్ ట్రైన్ అలాట్మెంట్ జాతీయ రహ దారి 65 కు సమాం తరంగా సూర్యాపేట మీదుగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం ఇచ్చేందుకు కమిటీ ఆధ్వర్యంలో వెళ్లాల్సి ఉందనీ తెలిపారు.ఈ కార్యక్రమాల కారణంగా



దీక్షలు కొద్ది రోజులు వాయిదా వేయాలని ఆదివారం జరిగిన ఉద్యమ సమన్వయ కమిటీ తీర్మానించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి మరియు కేంద్ర రైల్వే మంత్రి స్పంది ంచిన తీరును బట్టి ఉద్యమ కార్యారణ విధి విధా నాలపై త్వరలో ప్రకటించడంజరుగుతుందనీ పేర్కొ న్నారు. జిల్లా ప్రజల ఆకాంక్ష, ఉద్యమ కమిటీ నిర్ణ యాలను అర్థం చేసుకొని త్వరలో ప్రకటించే ఉద్యమ కార్యాచరణ కు సహకరించి బుల్లెట్ ట్రైన్ సాధిం చడమే లక్ష్యంగా కొనసాగే ఉద్యమంలో జిల్లా ప్రజల ంతా భాగస్వామి కావాలని కోరారు. ఈ కార్యక్ర ంలో ఉద్యమ నాయకుడు పెద్దిరెడ్డి గణేష్, పెద్దిరెడ్డి రాజా, రమణాచారి, ధర్మార్జున్, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, చలమల్ల నరసింహ, కొత్తపల్లి శివకు మార్, బూర వెంకటేశ్వర్లు, వెలుగు వనిత, జర్నలిస్టు భూపతి రాము లు, మట్టి పెళ్లి సైదులు, కొనుకుంట్ల సైదులు, నేరెళ్ల మధు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యప్రదేశలో తెలంగాణ మహిళల బతుకమ్మ ఆట



భానుపురి

సద్దులబతుకమ్మ సందర్భంగా ఆదివారం తెలంగాణ మహిళలు మధ్యప్రదేశ్ రాష్ట్రం లో బతుకమ్మ ఆట ఆడి ఎంతో మందిని ఉత్సాహపరిచారు. అయోధ్య, కాశీ పుణ్యయాత్రలు ముగించుకొని వస్తూ మార్గమధ్యంలో జాతీయ రహదారి 44 పైన మధ్యప్రదేశ్ , సియోని జిల్లాలోని గణేష్ గంజి పట్టణంలో ఎంతోమంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు .భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా మహిళలతో బాటు పురుషులు కూడా బతుకమ్మ ఆటలు ఆడారు.అనేక మంది ప్రయాణికులతో పాటు స్థానికులు,



హోటల్ గుప్తా ఫ్యామిలీ రెస్టారెంట్ యజమాని వినయ్ గుప్తా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. తెలంగాణ బీజేపీ టీచర్స్ సెల్ కో కన్వీనర్ తీకుళ్ళ సాయిరెడ్డి, నవోదయ విద్యా సంస్థల అధినేత ట్రాస్మా రాష్ట్ర కార్యదర్శి మారం లింగారెడ్డి, పగడాల ఉపేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, యారగాని లక్ష్మయ్య, వెంకటరెడ్డి, రాపోలు ూరవి, నర్సింహారెడ్డి, యాదగిరిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఆర్.ఎస్. ఎస్ కార్యకర్తలు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.అనేక మంది ప్రయాణికులు, స్థానికులు ఈకార్యక్రమాన్ని తిలకించి, అభినందించారు.

సద్దుల బతుకమ్మ సంబరాలలో గుంటకండ్ల జగదీశ్ రెడ్డి దంపతులు



భానుపురి/సూర్యాపేట

సూర్యాపేట జిల్లా కేంద్రంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణంలోని రైతు బజార్, సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద జరిగిన బతుకమ్మ వేడుకలలో ఆయన పాల్గొని తెలంగాణ



ఆడపడుచులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున సెల్ఫీలు దిగి సందడి చేశారు. అనంతరం ఆయన సతీమణి గుంటకండ్ల సునీత, కుమారుడు వేమన్ రెడ్డి లతో కలిసి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో అయనతో పాటు మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ నిమ్మల



శ్రీనివాస్ గౌడ్ , మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజీ మార్కెట్ చైర్మన్ ఉప్పల లలిత ఆనంద్, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ జడ్పీటీసీ జీడీ బిక్షం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంగీరేకుల నాగార్జున, కౌన్సిలర్లు తాహెర్, ఈద ప్రవీణ్, సైదులు, సందీప్ లతో పాటు మాజీ కౌన్సిలర్లు, మహిళా నాయకురాళ్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

భానుపురి /సూర్యాపేట



దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మున్సిపల్ కౌన్సిలర్ అంగిరేకుల నాగార్జున, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తుల రమేష్, విగ్రహ దాత శ్రీకమల హాస్పిటల్ బోలగాని బిక్షపతి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని 42వ వార్డులో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల మొదటి వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చెరుకుపల్లి వెంకటరమణ, బొమ్మిడి మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి ఆయురారోగ్యాలు, అభివృద్ధితో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తి భావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయని అన్నారు.దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సట్టు శంకర్, సుధాకర్, ఉమాకాంత్,సాయి, శంకర్, జీవన్, పవన్, చరణ్, మహేష్, మధు, నరేష్,మధు, జానీ,రాము, నాగరాజు, సైదులు, పరమేష్, చార్విక్, సాత్విక్, గ్రీష్మ, సహస్ర, స్మైలీ, ఉత్సవ కమిటీ సభ్యులు,ఆదర్శ యూత్ కమిటీ సభ్యులు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముత్యంరాజు దంపతుల సిల్వర్ జూబ్లీ వివాహ వేడుక

భానుపురి /శాలిగౌరారం



అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగు ముత్యం రాజు స్వాతి దంపతుల 25వ వివాహ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఊట్కూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు పులి రామకృష్ణ శర్మ వేద ఆశీర్వా దంతో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. 2001 అక్టోబర్ 18 తేదిన జరిగిన వారి వివాహము నేటికీ 25 సంవత్సరాలు అయుంది. దింతో ఊట్కూరు గ్రామం లోని వారి స్వగృహం లో బంధు మిత్రుల సమక్షంలో వారి ఇరువురు కుమార్తె లు సిల్వర్ జూబ్లీ వేడుకలు అత్యంత వైభవం గా జరిపారు . ఈ సంద ర్భంగా పలువురు వారికీ శుభాకాంక్షలు, అభినం దనలు తెలుపుతూ శాలువా తో ఘనంగా సన్మానిం చారు. .ఈ కార్యక్రమం లో ఊట్కూరు గ్రామ సర్పంచ్ శీలం అనిత శంకర్, ఉపసర్పంచ్ రంగు రాములు గౌడ్, లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి బుడిగే శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ సభ్యులు వేముల పర్వతాలు, రాములు, రాయణ, ఏ యాదగిరి, రంగు వీరు, రంగు బిక్షం, దేవాలయం కమిటీ సభ్యులు గుండ్ల శ్రీనివాస్, కే పూర్ణయ్య, కుర్ర గణేష్, రంగు గణేష్, తదితరులు బ్రహ్మ చారి, కప్పల చంద్రశేఖర్,భూపతి సత్యనా పాల్గొన్నారు.

మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ని సన్మానించిన బండారు రాజా

భానుపురి /సూర్యాపేట టౌన్

ఇటీవల ప్యారిస్ దేశ పర్యటన ముగించుకొని సూర్యాపేట కు మాజీ మంత్రి గుంటకల్ల జగదీశ్ రెడ్డి తిరిగి వచ్చిన సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు, రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు బండారు రాజా సూర్యా పేటలోని క్యాంపు కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. వీరి వెంట టిఆర్ఎస్ నాయకులు జీడి బిక్షం, ఉప్పల ఆనంద్, కాసం శ్రీనివాస్, పల్సర్ వెంకన్న తదితరులు ఉన్నారు.